# దశ

నిజం.. నిర్భయంగా..

WWW. DASHANEWS .COM

సోమవారం 23 06 2025

సంపుటి 1 సంచిక 54

UDYAM / TS-09-0148996


## 112

దేశవ్యాప్తంగా అన్ని ఎమర్జెన్సీ సేవల కోసం ఒకే టోల్‌ఫ్రీ నంబర్ 112ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇప్పటి వరకు పోలీస్ (100), అంబులెన్స్ (108), మహిళల భద్రత (181).. బాలల హక్కుల పరిరక్షణ (1098), ప్రకృతి విపత్తుల (1077) వంటి విభిన్న సేవల కోసం వేర్వేరు నంబర్లను ప్రజలు ఉపయోగించేవారు. అయితే ఇప్పుడు వీటి స్థానంలో ఒక్కటే నంబర్ 112 కొనసాగనుంది.






## మారని ప్రైవేట్ స్కూల్స్.. ఆగని బుక్స్ దందాలు

ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. షాద్‌నగర్‌లోని ఢిల్లీ వరల్డ్ స్కూల్‌లో ఆదివారం కూడా తల్లిదండ్రులను ఫోన్ చేసి పిలిపించి మరీ పుస్తకాలు అమ్ముతున్న వైనం బయటపడింది. దీనిపై విద్యార్థి సంఘం నేతలు పాఠశాల వద్దకు చేరుకొని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

వివరాలు 2లో




## వ్యాపారుల కోసమా..? పశువుల కోసమా..?

వీధి వ్యాపారులందర్నీ ఒక దగ్గరికి చేర్చి వ్యాపారం నిర్వహించుకునేందుకుగాను నిర్మించిన మార్కెట్ ప్రాంగణం నిరుపయోగంగా మారింది. సంవత్సరాల తరబడి నిరుపయోగంగా ఉండడం మూలంగా శిథిలావస్థలో దర్శనమిస్తూ ఇటు పశువులకు.. అటు బిచ్చగాళ్లకు, మద్యం ప్రియులకు నిలయంగా నిలిచిందని పలువురు ఆరోపిస్తున్నారు.

వివరాలు 2లో




ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధం

## శంషాబాద్ లో నిలిచిపోయిన బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానం

ఇజ్రాయెల్ ఇరాన్ యుద్ధం కారణంగా అనుమతి రాకపోవడంతో హైదరాబాద్ నుంచి లండన్ వెళ్లవలసిన బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో నిలిచి పోయింది. విమానం టేకాఫ్ కాకపోవడంతో విమానంలోని ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య యుద్ధం ప్రారంభమై 10 రోజులు అయింది. ఈ ఇరుదేశాలు.. అణు కేంద్రాలను, ప్రముఖ ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోనులతో ఒకదానిపై ఒకటి దాడి చేసుకుంటున్నాయి. మరోవైపు ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా సైతం రంగంలోకి దిగింది. దీంతో టెహ్రాన్ లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడుతున్నాయి. అలాంటి వేళ.. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఆకాశంలో ప్రయాణించే విమాన సర్వీసులకు ప్రమాదం జరిగే అవకాశముందని సర్వత్ర ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో విమాన సర్వీసులకు అనుమతి ఇచ్చేందుకు ఎయిర్‌పోర్ట్ అధికారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. మరోవైపు.. వివిధ దేశాలు కొన్ని అంతర్జాతీయ విమాన సర్వీసులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఆ జాబితాలో భారత్ సైతం ఉన్న విషయం విదితమే.

దశ, హైద్రాబాద్

# ఆకాశం వైపు ఆశగా..



### జిల్లాలో ఆశించిన స్థాయిలో కురవని వర్షాలు సందిగ్ధంలో రైతులు

**దశ, నల్లగొండ**

ఖరీఫ్ సీజన్ ఆరంభమై నెల రోజులు కావొస్తున్నా ఒక్క వాన కూడా సరిగా కురవకపోడంతో ఆకాశంవైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. వర్షాలు లేకపోతే విత్తనాలు ఎండిపోయి రైతులకు నష్టం వాటిల్లనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. వానాకాలంలో నైరుతి రుతుపవనాలు ముందుగానే కేరళను తాకాయి. రోహిణి కార్తెలోనే చిరుజల్లులతో కూడిన వర్షాలు కురిశాయి. జూన్ రెండో వారంలోగా విస్తారం గా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. అయితే వర్షాలు విస్తారంగా కురవకపోవడంతో పంటల సాగుపై రైతులు సందిగ్ధంలో పడ్డారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా లో అక్కడక్కడ ఓ మోస్తారు వర్షా లు కురిసి ఆశలు చిగురింపజేసి నా, పూర్తిస్థాయిలో కురవకపోవడంతో సందిగ్ధం నెలకొంది. మెజార్టీ మండలాల్లోనూ సాధారణకంటే తక్కువగా వర్షపాతం నమోదైంది. కేవలం కొన్ని మండలాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో

..మిగతా 2వ పేజీలో →



## కుంట్లూర్ కేంద్రంగా నకిలీ బయో పెస్టిసైడ్స్ తయారీ

### కెమికల్స్ కలుపుతూనే బయో అంటున్న నిర్వాహకులు

### పరిశీలించి టెస్టింగ్ కు పంపుదామంటున్న అధికారులు

### పదుల సంఖ్యలో కంపెనీలు...

**దశ, పెద్దఅంబర్పేట...** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని కుంట్లూర్ కేంద్రంగా పలు నకిలీ వ్యాపారులు నకిలీ బయో ఉత్పత్తులు తయారు చేస్తూన్నారు. ప్రస్తుతం మార్కెట్కు సీజన్ కావడంతో రైతులను దోచుకునేందుకు కొంత మంది అక్రమార్కులు నకిలీ ఉత్పత్తులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. బయె ఉత్పత్తుల పేరిట కెమిక్సల్స్ కలిపి విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం. కుంట్లూర్ పరిధిలోని పసుమాముల రోడ్డుకు వెళ్లే దారిలో కోన్ని గోదాంలను అద్దెకు తీసుకుని అందులోకి ఏవరిని అనుతించకుండా సెక్యూరిటీలను కాపాలాగా ఉంచుతూ దందా యధేచ్ఛగా సాగిస్తున్నారు. ఇందుకు సంబంధించిన అనుమతులు కూడా ప్రభుత్వం నుంచి సరిగా ఉండవు. అడిగితే తమ అనుమతుల అంశం కోర్టుపరిధిలో ఉందని సమాధానం ఇస్తూ ముందుకు వెలుతున్నారు. అంశం కోర్టు పరిధిలో ఉన్నప్పటికి అది కేవలం బయోకు సంబంధించిన అంశం మాత్రమే ఉందని అధికారులు కూడా చెబుతున్నారు. అది పక్కన పెడితే బయో ఉత్పత్తులకు కెమికల్స్ కలపకూడదని అదికారులకు తెలిసినా ఆ దిశగా పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. కుంట్లూర్లో నిర్వహించే ఓ కంపెనీ యజమాని బయో అనుమతులతో పాటు కెమికల్ వ్యాపారానికి కూడా అనుమతులు తెచ్చుకున్నానని చెబుతూ బయె ఉత్పత్తులకు కెమికల్స్ కలిపి విక్రయాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. పైగా పరిశీలించేందుకు వెళ్లాలంటే అదోక పెద్ద సమ్రజ్యం. అందులో ఒక్క బిజినెస్ కాదు నడిచేది. సంబంధిత గోదాం జయమానులు కూడా తాము అద్దెలకిస్తున్న వ్యాపారాలు స్రకమమా, లేదా అక్రమమా అన్న అంశాలను పట్టించుకోవడం లేదు. కేవలం అద్దెల మోజులో పడి నకిలీ వ్యాపారులకు అద్దెలకు ఇస్తున్నారు. మున్సిపాల్టీ నుంచి ట్రేడ్ లైసన్స్ల ఇచ్చే సంబంధిత అధికారులు , సిబ్బంది కూడా తమకు టాక్స్ల చెల్లిస్తున్నారా లేదా అనే అంశం తప్ప అందులో నిర్వహించే వ్యాపారానికి అనుమతులు ఉన్నాయా లేదా, అది అక్రమమా సక్రమమా అన్న అంశాలను పరిగణలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నయి. ఈ ప్రాంతంలో గతంలో ఎస్ఓటి

..మిగతా 2వ పేజీలో →





## పాటల పయోనిధి దాశరధి

### తెలుగు సహాయ ఆచార్యులు డాక్టర్ చింతల రాకేశ్ భవాని

**దశ, ఖమ్మం :** ఖమ్మం ఎస్సార్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "శతజయంతి సాహితీ మూర్తులు : దాశరధి , ఆరుద్ర జీవితము సాహిత్యం " అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేశ్ భవాని హాజరై "దాశరధి సినిమా పాటలు ఒక పరిశీలన " అనే అంశంపై పత్ర సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటల పయోనిధిగా , సినీగీతాల వారధిగా తెలుగు సినీ గేయ సాహిత్యాన్ని దాశరధి సుసంపన్నం చేశారన్నారు. దాశరధి సినిమా పాటలను పాడుతూ వాటిని విశ్లేషించారు. విశ్వవిద్యాలయ స్థాయిలో దాశరధి సినిమా పాటల పై మరిన్ని పరిశోధనలు రావలసిన అవసరం ఉందన్నారు. అనంతరం సదస్సు నిర్వాహకులు డా .రాకేశ్ భవానిని సత్కరించారు.

## విజయ్ దేవరకొండపై కేసు నమోదు



**దశ, హైద్రాబాద్:** టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ మరోసారి చిక్కుల్లో పడ్డాడు. తాజాగా అతనిపై రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లోకేసునమోదైంది.ఏప్రిల్ 26నరాయదుర్గంజేఆర్‌సీకన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన రెట్రో సినిమా ప్రీరిలీజ్ వేడుకకు విజయ్ అతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ గిరిజనులను ఉద్దేశించి కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు గిరిజనులను అవమానపరిచేలా ఉన్నాయని గిరిజన సంఘం నాయకుడు అశోక్‌కుమార్ రాథోడ్ రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. విజయ్‌పై చర్యలు తీసుకోవాలని అందులో కోరారు. దీంతో మాదాపూర్ ఏసీపీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద విజయ్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రెట్రో సినిమాలో పహల్గాం ఉగ్రదాడి గురించి మాట్లాడిన విజయ్ దేవరకొండ .. ' ఇండియా పాకిస్తాన్‌పై దాడి చేయాల్సిన అవసరం లేదు.. అక్కడి ప్రజలకే విరక్తి వచ్చి పాక్ ప్రభుత్వంపై తిరగబడతారు. 500 ఏళ్ల క్రితం ట్రైబల్స్ కొట్టుకున్నట్లు.. బుద్ధి లేకుండా, కనీస కామన్ సెన్స్ లేకుండా ఇలాంటి పనులు చేస్తున్నారు. మనమంతా ఐకమత్యంగా ఉండాలి' అని అన్నారు. తన మాటలపై నెగెటివ్ కామెంట్స్ రావడంతో విజయ్ కూడా అప్పుడే స్పందించాడు. తాను ట్రైబ్స్ అనే పదం వాడిన మాట నిజమే కానీ.. దాని అర్థం గిరిజనులు కాదని వివరణ ఇచ్చాడు.

## అనాజ్ పూర్ చెరువులో పడి ఇద్దరు మృతి

**దశ , అబ్దుల్లాపూర్ మెట్ :** రంగా రెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలో విషాదం చోటు చేసుకుంది . ఆదివారం రాత్రి అనాజ్ పూర్ చెరువులో ఇద్దరు మృతి చెందారు . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇందిరా సాగర్ చెరువు వద్ద ఉన్న బండరాయిపై ఆడుకుంటూ ప్రమాదవశాత్తు చెరువులో ప్రణీత(10) అనే బాలిక కాలుజారి చెరువులో పడిగా బాలిక ప్రణీతను కాపాడబోయి ఇంద్రసేన రెడ్డి(30) అనే యువకుడు మృతి చెందారు . ఇంతలోనే కూతురిని కాపాడబోయి నీటిలో మునిగిన తండ్రిని స్థానికులు కాపాడినట్లు సమాచారం . తండ్రి పరిస్థితి విషమంగా ఉండడంతో హాస్పిటల్ కు తరలించారు .అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఉచితాల పేరుతో మోసం చేస్తున్న ప్రభుత్వం

### సూర్యాపేట బీజేపీ అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి



**దశ, మోత్కూర్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏ ఒక్క అవినీతి మచ్చ లేకుండా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాలన కొనసాగిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో రాష్ట్రాలను ముందుకునడిపిస్తున్నారనిసూర్యాపేటబీజేపీ అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్యలు అన్నారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలపరిధిలోని పాటిమట్ల గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు గుదే మధుసూదన్ ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వ పాలన పనితీరుపై ఆదివారం సంకల్ప సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడారు . తెలంగాణలో అధికార దాహంతో ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తూ బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచితల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఇప్పటికైనా అప్రమత్తంగా ఉండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, అండేమ్ సుధాకర్ రెడ్డి ,భీముడి తిరుమల రెడ్డి, ఉపాధ్యక్షులు లెల్లల బాల నరసయ్య, రదరపు మల్లేశం, ప్రధాన కార్యదర్శి వేముల దశరథ, టిమట్ల గ్రామ శాఖ అధ్యక్షులు బండా నర్సిరెడ్డి , మండల ఎస్సీ మోర్చా కొంపెల్లి గణేష్, కోశాధికారి కడమంచి సైదులు, కార్యదర్శి బత్తిని సతీష్ , గ్రామ శాఖ అధ్యక్షులు ఈట్టబోయిన ఆంజనేయులు, నల్ల పోగుల వెంకన్న,కక్కరేను మల్లేష్, ముక్కామల గణేష్, ఆళ్ల శివప్రసాద్,నిలిగొండ జయమ్మ మార్గం సుజాత, మహేశ్వరం నికిత, కల్పన, మహేష్ మచ్చ గిరి నరేష్ అజయ్, మత్స్యగిరి, కిరణ్ మౌలానా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాటిమట్ల గ్రామంలో వివిధ పార్టీల బీజేపీ లో చేరారు. వారికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారిలో దొండ నరసింహ, దొండ అశోక్, దొండ మనీష్, నాగరాజు, రమేష్, స్వామి రాములు, కోట యాదగిరి, ఎం ప్రవీణ్, స్వామి మహేందర్ తదితరులు ఉన్నారు .

దశ
నిజం.. నిర్భయంగా..





## చరిత్రలో ఈరోజు

1696: ప్రపంచంలో మొట్టమొదటి సాయంకాలపు దినపత్రిక 'డాక్స్ న్యూస్' వెలువడింది.
1935: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు జననం. (చిత్రంలో)
1953: జనసంఘ్ పార్టీ స్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కాశ్మీర్ లోని చెరసాలలో మరణం (జ.1901).
1937: భావకవి, నాటక రచయిత కొంపెల్ల జనార్దనరావు మరణం (జ.1907).
1980: భారత మాజీ రాష్ట్రపతి వి.వి.గిరి మరణం (జ.1894).
1980: సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో మరణం (జ.1948).
1980: వెస్టిండీస్ కు చెందిన క్రికెట్ క్రీడాకారుడు రాంనరేష్ శర్వాన్ జననం.
1985: భారతదేశానికి చెందిన చర్మ సాంకేతిక శాస్త్రవేత్త వై.నాయుడమ్మ కనిష్క విమాన ప్రమాదంలో మరణం (జ.1922).
1953: జాస్తి చలమేశ్వర్, సుప్రీం కోర్టు న్యాయమూర్తి జననం.

## రోజులు (పరిపాలనలో) మారాయి

రోజులు మారాయి
రాజుల కాలం నుండి
ప్రజాస్వామ్య పాలనవరకు

నిర్బంధం, ఏక వ్యక్తి,
వంశపారంపర పరి పాలన నుండి
స్వేచ్ఛ, స్వాతంత్రం వరకు

రాజ సంస్థనాలనుండి
రాజకీయ నాయకులఎలుబడి,
ప్రజల పలుకుబడి వరకు

గతంలొ రాజు మాటే
శాసన మయ్యేది,తీర్పువెలువడేది
మరణ శిక్షలు అమలయ్యేది

ఇపుడు, న్యాయస్తానాలలో వాదనలు,
సమీక్షలు, కింది కోర్టు, పైకోర్టు అని
రాజ్యాంగం ప్రకారంగా నడుచుకోవాలి

ఆనాడు రాజె,ప్రభువు, దైవం
గుడా చారులతో సమాచారం
సేకరించి,
దోషులను శిక్షించేది

ఈనాడు, ప్రజలే ప్రభువులు
నచ్చిన వారిని ఎన్నుకుంటారు
కావలసినవి పొందుతారు

రాజు సంపన్నుడు
పన్నులు వసూలుచేసి
అష్టైశ్వర్యాలను అనుభవించాడు

ప్రజానాయకులె, ప్రతినిధులు
ప్రజలకు జవాబుదారులు
ప్రజాస్వామయానికి పునాదులు

అందుకే, రోజులు మారి
సామాన్యుడు సైతం,ప్రతి పదవికి
అరుహుడైనాడు,ప్రజలకొరకు
పాటుపడుచున్నాడు.



రచన:
కడెం. ధనంజయ, చిత్తలూర్

# ప్రమాదకరంగా... రైల్వే అండర్ బ్రిడ్జి!






- తరచూ మరమ్మత్తులకు గురవుతున్న ఐరన్ రేయిలింగ్
- పేరుకుపోయిన ఇసుక మేటలు
- వర్షం వస్తే చెరువును తలపిస్తున్న వైనం
- తూతూ మంత్రంగా పట్టింపు
- ప్రజలకు వాహనదారులకు తప్పని ఇబ్బందులు

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి జిల్లా కేంద్రంలోని ప్రధాన సెంటర్లో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి డేంజర్ జోనుగా మారింది. బ్రిడ్జి మధ్యలో ఉన్న ఐరన్ రేయిలింగ్ తరచూ మరమ్మత్తులకు గురికావడం వల్ల ప్రమాదం మంచి ఉంది. అంతేకాకుండా వర్షం వస్తే చెరువును తలపిస్తుంది. పెద్ద మొత్తంలో ఇసుక మేటలు ఇరువైపులా పేరుకుపోయి ఉండడం వల్ల వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. ఫుట్ పాత్ లు కూడా అధ్వానంగా తయారయ్యాయి. టైల్స్ ఊడిపోయి ఉండడంవల్ల నడవలేని పరిస్థితి నెలకొంది. ఇంత అద్వానంగా మారిన రైల్వే అండర్ బ్రిడ్జి గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. వర్షాకాలం సమీపించడంతో రైల్వే అండర్ బ్రిడ్జితో వాహనదారులకు ఇబ్బందులు తప్పవని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి డివైడర్ మధ్యలో పచ్చని చెట్లు నాటినప్పటికీ వాటికి నీళ్లు పెట్టే దిక్కేలేదు. ఫలితంగా చెట్లు ఎండిపోయి పచ్చదనం వెలవెలబోతుంది. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని అండర్ బ్రిడ్జి మధ్యలో పేరుకుపోయిన ఇసుక కుప్పలను తొలగించడంతోపాటు పచ్చని చెట్లకి నీళ్ళు పెట్టించి ఆ చెట్లు కళకళలాడే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వ్యాపారుల కోసమా..? పశువుల కోసమా..?

- నిరుపయోగంగా వీధి వ్యాపారుల ప్రాంగణం
- 35 లక్షలతో నిర్మాణం.. వినియోగంలో లేని వైనం
- బిచ్చగాళ్లకు నిలయంగా నిలిచిన మార్కెట్ బ్లాకులు
- రాత్రి అయిందంటే మందుబాబులకు అడ్డాగా..
- అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా చర్యలు నిల్
- కార్పొరేషన్ ఏర్పాటుతోనైనా వీధి వ్యాపారుల ప్రాంగణం కళకళలాడేనా?






**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** వీధి వ్యాపారులందర్నీ ఒక దగ్గరికి చేర్చి వ్యాపారం నిర్వహించుకునేందుకుగాను గత కేసీఆర్ ప్రభుత్వం పలుచోట్ల వీధి వ్యాపారుల ప్రాంగణాలను ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని కూలీ లైన్ రైతు బజార్ ప్రాంతం వద్ద పట్టణ ప్రగతి నిధుల కింద రూ.35లక్షలతో మార్కెట్ నిర్మాణం చేపట్టారు. పూర్తయిన మార్కెట్ ప్రాంగణాన్ని 2021 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన అప్పటి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. మంత్రి ప్రారంభించిన నాటినుండి నేటి వరకు నిరుపయోగం తప్ప ఉపయోగంలో లేని దుస్థితి నెలకొంది. లక్ష్యాలు వెచ్చించి వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని నిర్మించి గాలికి వదిలేయడం పట్ల ప్రజలు మండిపడుతున్నారు. సంవత్సరాల తరబడి మార్కెట్ నిరుపయోగంగా ఉండడం మూలంగా శిథిలావస్థలో దర్శనమిస్తూ ఇటు పశువులకు అటు బిచ్చగాళ్లకు మద్యం ప్రియులకు నిలయంగా నిలిచిందని పలువురు ఆరోపిస్తున్నారు. కొంతమంది వ్యక్తులు అయితే మార్కెట్ ప్రాంగణాన్ని బహిర్భూమిగా ఉపయోగించుకున్న దారుణ పరిస్థితి నెలకొందని పలువురు చర్చించుకుంటున్నారు. మరికొందరైతే మూత్రశాల రూపంలో ఉపయోగించుకుంటున్నారు. ప్రాంగణం దుస్థితిపై కొంతమంది మాజీ ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి స్పందన లేకపోవడం విచారకరం.

### కార్పొరేషన్ తో నైనా మార్కెట్ కళకళలాడేనా?

కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్ గా ఏర్పడగా దీంతోనైనా నిరుపయోగంగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం వ్యాపారులతో కలకలలాడేనా లేక బందెల దొడ్డిగా మిగిలిపోయానా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. వినియోగదారులకి అందుబాటులో ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని పశువుల కొట్టంగా మార్చవద్దని పలువురు సూచిస్తున్నారు. తక్షణమే కార్పొరేషన్ అధికారులు స్పందించి మార్కెట్ వ్యాపారులతో వినియోగదారులతో కళకళలాడే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు.

# "సండే బ్రిక్స్ ఛాలెంజ్" విజయవంతం

- కలెక్టర్ జితేష్ పాటిల్



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** "సండే బ్రిక్స్ ఛాలెంజ్" ఉద్యోగులతో పాటు సామాన్య ప్రజలలో కూడా స్ఫూర్తిని నింపిందని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రగతి మైదానంలో ఆదివారం జరిగిన సండే బ్రిక్స్ చాలెంజ్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి ఎస్ ఈ బి బ్రిక్స్ రూపకర్త బెంగళూరుకు చెందిన సుధాకర్ రెడ్డి సాంకేతిక నిపుణుల సలహాలకనుగుణంగా బ్రిక్స్ చాలెంజ్ లో 168 మంది ప్రజలు పాల్గొని ఏడు మిషన్ల ద్వారా 300కు పైగా బ్రిక్స్ తయారు చేయడం జరిగిందన్నారు. ఇటుకలకు కావలసిన మన దగ్గరలో ఉన్న వనరులను ఉపయోగించుకుని పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా తయారు చేసుకోవచ్చు అని వీటి తయారీ ఖర్చు కూడా చాలా తక్కువ అవుతుందని ఇలా తయారైన ఇటుకలతో చేపట్టే నిర్మాణాలకు ప్లాస్టరింగ్ కూడా చేయవలసిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున ప్రయోగాత్మకంగా చేపట్టి తద్వారా తయారైన ఇటుకలతో అవసరమైన అన్ని పాఠశాలలకు ప్రహరీ గోడలు వంట గదులు మూత్రశాలలు నిర్మించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం అవటం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ సహకరించిన జిల్లా అధికారులకు పాల్గొన్న ఉద్యోగులకు, స్వయం సహాయక బృందాల వారికి కొత్తగూడెం మున్సిపాలిటీ వారికి మెప్మా బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర చారి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్కె సైదులు, ఏ.నాగరాజు శేఖర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, డిఆర్డిఏ అధికారులు, మెప్మా అధికారులు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో విషాదం

- తనిఖీలు చేస్తూ కుప్పకూలిన కానిస్టేబుల్ ప్రవీణ్

**దశ, హైద్రాబాద్:** కుత్బుల్లాపూర్ లో విషాదం చోటు చేసుకుంది. ఓ ఇంట్లో గంజాయి అమ్ముతున్నారని సమాచారం అందుకున్న బాలానగర్ జోన్ ఎస్వోటి పోలీసులు తనిఖీలకు వెళ్లారు. ఇంట్లో తనిఖీలు చేస్తుండగా ఓ కానిస్టేబుల్ ప్రవీణ్(39) నిల్చున్న చోటే కుప్పకూలిపోయారు. అది గమనించిన తోటి సిబ్బంది. వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే కానిస్టేబుల్ మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. గుండె పోటు కారణంగా ప్రవీణ్ మృతి చెందినట్టు డాక్టర్లు తెలిపారు. ప్రవీణ్ మృతదేహాన్ని గాంధీ మార్చురికి తరలించారు. కానిస్టేబుల్ మృతితో బాలానగర్ జోన్ ఎస్వోటి బృందం తీవ్ర దిగ్భ్రాంతి చెందింది. కాగా ములుగు జిల్లాలో మరో ఘటన జరిగింది. గుండెపోటుతో ఏఆర్ కానిస్టేబుల్ రేగా చుక్కారావు (39) మృతి చెందారు. ములుగు పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన స్వస్థలం తాడ్వాయి మండలం కామారం. చుక్కారావు మృతితో ఆ కుటుంబంలో విషాదా ఛాయలు అలుముకున్నాయి.

# ఆకాశం వైపు ఆశగా...

మొదటి పేజీ తరువాయి..

వానాకాలంలో ఇప్పటివరకు సాధారణంగా 70.1 మి.మీ.ల వర్షపాతానికి 49.6 మిల్లీమీటర్ల వర్షపాతం, సూర్యాపేట జిల్లాలో 62.9 మి.మీ.లకు కేవ లం 15.6 మి.మీ.లు నల్లగొండ జిల్లాలో 64.9 మి.మీ. ల వర్షపాతానికి 43.0 మి.మీ.ల వర్షపాతం నమోదైం ది. మే నెలాఖరు, జూన్‌లో కురుస్తోన్న ఓ మోస్తారు వర్షంతోపాటు చిరుజల్లులకు పలుచోట్ల రైతులు వరి, పత్తి, మొక్కజొన్న, కందులు, మినుములు, జొన్న, తదితర విత్తనాలను వేయడంతోపాటు వరి నారు మళ్లను కూడా పోశారు. వానాకాలం అదును దాటుతున్నప్పటికీ ఆశించినస్థాయిలో వర్షాలు కురవలేదు. వరుణుడు ముఖం చాటేయడంతో జిల్లాలో ఎండలు మండుతున్నాయి. ముందస్తు తొలకరి జల్లులకు విత్తనాలు విత్తుకున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో వానాకాలం సీజన్ అనుభవం దృష్ట్యా విత్తనా లు వేసేందుకు రైతులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. వర్షాలు ముందస్తుగా మురిపించి, ఆ తర్వాత రైతులను ఏడ్పిస్తాయా? అని రైతులు ఆలోచనలో నిమగ్నమయ్యారు. విత్తనాలు పొలాల్లో వేసిన పక్షం లో మొక్కలు పెరిగి..., పొలాల్లో మొలిచినా మొక్కలు ఎండిపోయే ప్రమాదముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సీజన్‌లో భారీ వర్షాలు కురిస్తేనే పెద్దఎత్తున పంటల సాగుచేసే యోచనలో ఉన్నారు.

### నల్లగొండ జిల్లాలో వర్షాభావ పరిస్థితులు .


ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సీజన్‌లో భారీ వర్షాలు కురవలేదు. దీంతో అన్ని మండలాల్లోనూ వర్షాలకోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట జిల్లాలో తక్కువగా వర్షపాతం నమోదైంది. జిల్లాలోని 23 మండలాల్లోనూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో ఈ సీజన్‌లో ఇప్పటివరకు 62.9 మి.మీ.ల వర్షపాతానికి కేవలం 15.6మి.మీ.ల వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా అన్నిమండలాల్లోనూ సాధారణంకంటే 75శాతం మేరకు వర్షపాతం తక్కువగా నమోదైంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో వానాకాలం సీజన్‌లో ఇప్పటివరకు 70.1 మి.మీ.ల వర్షపాతానికి 49.6 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. జిల్లాలోని 17మండలాలకు గానూ... ఆత్మకూరు(ఎం), చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి, సంస్థాన్‌నారాయణపురం, తుర్కపల్లి, రాజాపేటలో సాధారణ వర్షపాతం నమోదైంది. మిగతా మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. నల్లగొండ జిల్లాలో సాధారణంగా 64.9 మి.మీ.ల వర్షపాతానికి 43.0 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో 31 శాతం వర్షపాతం తక్కువగా నమోదైంది. జిల్లాలో మొత్తం 33 మండలాలకు కొండమల్లేపల్లి, దేవరకొండ, గుండ్లపల్లి, చందంపేట, గట్టుప్పల్, మర్రిగూడ, చింతపల్లి, చిట్యాల, నకిరేకల్ మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. మిగతా మండలాల్లో సాధారణంకంటే తక్కువగా వర్షపాతం నమోదైంది.

# విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి

- జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్




**దశ భద్రాద్రి కొత్తగూడెం:** విద్యాహక్కు చట్టం 2009ను అమలు చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రకారం దేశంలోని 6 నుండి 14 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించాల్సి ఉండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ ఎస్టీ బీసీ దివ్యాంగులకు ప్రైవేటు విద్యాసంస్థలలో 25 శాతం రిజర్వేషన్ కల్పించాలని 2009లో చట్టం చేసినా విద్యాహక్కు చట్టాన్ని ఏ ప్రైవేట్ పాఠశాలలు అమలు చేయడం లేదని ఆరోపించారు. పాలకులే పాఠశాలలు కళాశాలలు నిర్వహిస్తూ ఉండటం చేత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగానికి అరకొర నిధులు కేటాయించాడం మూలంగా విద్యా రంగం సంక్షోభంలో పడి అట్టడగు వర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యాహక్కు చట్టం 2009 అమలు కొరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవి కుమార్, వంగా రవి శంకర్, పూణెం మురళి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పాల్వంచ పెద్దమ్మ గుడికి పోటెత్తిన భక్తులు

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలో ఉన్న పెద్దమ్మతల్లి దేవాలయానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు రావడం జరిగింది. ఉదయం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి భక్తులు చేరుకుని తమను చల్లగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో రజినీ కుమారి తెలిపారు. సోమవారం మాస శివరాత్రి సందర్భంగా పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రుద్రహోమం పూజలు జరుగుతాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

# మారని ప్రైవేట్ స్కూల్స్... ఆగని బుక్స్ దందాలు

- ఆదివారం కూడా బుక్స్ విక్రయం...
- అధికారుల నిర్లక్ష్యంపై ఎస్ ఎఫ్ ఐ ఆగ్రహం



**దశ, షాద్‌నగర్:** ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. షాద్‌నగర్‌లోని ఢిల్లీ వరల్డ్ స్కూల్‌లో ఆదివారం కూడా తల్లిదండ్రులను ఫోన్ చేసి పిలిపించి మరీ పుస్తకాలు అమ్ముతున్న వైనం బయటపడింది. దీనిపై విద్యార్థి సంఘం ఎస్ ఎఫ్ ఐ నేతలు పాఠశాల వద్దకు చేరుకొని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం అయినా ఎటువంటి అనుమతులు లేకుండా ఢిల్లీ వరల్డ్ స్కూల్‌కు చెందిన టీచర్లు పాఠ్యపుస్తకాలను అమ్ముతున్నారని మండిపడ్డారు . తమకు నచ్చిన ధరలకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అమ్ముతున్నారని ఆరోపించారు. నోట్‌బుక్స్ కొంటేనే టెక్స్ బుక్స్ ఇస్తామంటూ విద్యార్థుల తల్లిదండ్రులను భయపెడుతున్నారని వారు పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా ఫరూక్‌నగర్ మండల విద్యాధికారి ఎం చేస్తున్నారు? ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదని నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఎంఈఓ ప్రైవేట్ స్కూల్స్‌ను సందర్శించి, ఎక్కడెక్కడైతే బుక్స్ అమ్ముతున్నారో అలాంటి స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అదిల్, రఘు, నవీన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కుంట్లూర్ కేంద్రంగా నకిలీ..

మొదటి పేజీ తరువాయి..

అధికారులు తనిఖీలు నిర్వహించిన మందుల తయారీలను పట్టుకున్నారు. ఇది ఒకటే కాకుండా ఈ ప్రాంతాల్లో పలు రకాలైన నకిలీ వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు చొరవ చూపించి ప్రస్తుతం ఈ పరిధిలో జరుగుతున్న వ్యాపారాలపై నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

### పరిశీలించి ఉత్పత్తులు ల్యాబ్ లకు పంపిస్తాంః సుజాత, ఏడిఏ, ఇబ్రహీం పట్నం

సంబంధిత అంశాలను పరిగణలోకి తీసుకుని సదరు కంపెనీలకు వెళ్తాం. ఉత్పత్తులను పరిశీలించి ల్యాబ్ లకు పంపిస్తాం. టెస్టింగ్ లో నకిలివని తెలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం ఉన్నతాధికారుల, ఇతర పనుల మీద కొంత పని వత్తిడిలతో ఉన్నాం. తొందరలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం.